Regd No. N. 4౦ M. 381౦

To Let

గోలకొండపత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను సం॥ర నిజజ్యేష్ఠ శు॥ ౬ (౧౯-౬-౧౩౫౧ఫ.) గురువారము ● సంచిక ౫

కెర్చి తమవశమైనదని జర్మనుల ప్రకటన

ఖార్కోవు పరిసరములకు రష్యను సేనలు చేరుట

ఆస్సాముపై మరొక జపాను విమానాల దాడి

ఈమే ౧౬, ౧౭, ౧౮ తేదులలో అనేకస్థలము లనుండి ప్రకటితము లైనయుద్ధవార్తలను బట్టి యుద్ధ ధోరణి యెట్లున్నది ఈక్రింద తెలుపబడుచున్నది-

బర్మా

[illegible]

చైనా

[illegible]

రష్యా

[illegible]

ఇండియా

[illegible]

హాంగ్ కాంగు

[illegible]

ఆస్ట్రేలియా ఫిలిప్పైనుల ప్రాంతము

[illegible]

మే ౧౭వ తేదినాటి వార్తలు

[illegible]

మార్షియన్ వ్యవహారము

[illegible]

౭ వ పేజి చూడుడు

నిజాం రాష్ట్ర
నవమాంధ్ర మహాసభ

చిత్రభాను సం॥ జ్యేష్ఠ శు॥ ౭, ౮, ౯, (౯౭, ౧౮, ౧౯ తీరు ౧౩౫౧ఫ)

౨౨, ౨౩, ౨౪ మే ౧౯౪౨) శుక్ర, శని, ఆదివారములందు

(వరంగల్లు జిల్లా [illegible] మైళ్ల దూరమున నున్న)

ధర్మవరము అను గ్రామములో జరుగును

అధ్యక్షులు: శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావుగారు

(హైకోర్టు వకీలు)

ఆహ్వాన సంఘాధ్యక్షులు: శ్రీ పరచ రంగారావుగారు

(హైకోర్టు వకీలు)

మహిళాసభ

అధ్యక్షురాలు: శ్రీమతి సి. రంగమ్మ ఓబులరెడ్డిగారు

ఎల్లరు పాల్గొనుడు

వివిధదేశములలో మాతృభాషాభిమాన చరిత్ర

జపాను చైనాలు కష్టమైనను స్వభాషలను వదలలేదు

'హరిజన్', పత్రికలో సి-యస్, గారువ్రాసిన ఈ క్రిందివ్యాసము ప్రకటితమైయున్నది:—

గాంధిమహాత్ముడు నిర్మాణకార్యక్రమమును గురించివ్రాసినచిన్న పుస్తకములో మనదేశభాషల ఎడ మనకు పేక్షనుగురించియు వానియాదరణనుగురించి యుప్రస్తావించెను. ఇందుకుభిన్నముగా జపానును చైనాదేశముతో నాయకుడగు మార్షల్ చియాంగ్ కై షేక్ గారిని ఉదాహరించినారు-ఈయిరువురిని గురించిన కొన్ని విషయములు చదువరులకు కుతూహలముగనుండునని తలంపుతో ఈదిగువనుదెల్పుచున్నది

జపానీయభాషను నేర్చుకొనుట చాలాకష్టము "బాలుడు పదిసంవత్సరముల వయస్సు వచ్చునప్పటికి 3000 కేర్యేరు అక్షరములను నేర్చుకొనవలెను- వార్తాపత్రికను కేవలి గాని చదివిఅర్థముచేసుకొనుటకు 5 00 అక్షరములు తెలిసియుండవలెను ఈఅక్షరములు చైనీయాక్షరములు కొంచెభాషభిన్నము." చైనీయాక్షరముల అర్థమునుమాత్రముపచేయుటకై జపానీయులు ప్రయత్నించగా జపానీయభాషప్రపంచములోకెల్ల భయంకరమైనభాషయైనదని జాన్ గంథర్ గారు చెప్పినారు- అయినను జపానీయులు తమభాషను వదలలేదు, రోమన్ లిపినిఅవలంబించవలెనని యైననుతలంచుటలేదు- వారలవిద్యయంతయు వారలభాషలోనే నేర్పెదరు అయినను "జపానులో విద్యాభివృద్ధి ప్రాచ్యదేశములందుమరేదేశములోని విద్యాభివృద్ధికిగాని పోలికగా చెప్పవీలుగా మిరియుకూడ అత్యధికముగనుంచినది- జపానులో నూటికి 98 మందివిద్యావంతులు- భారతదేశములో అక్షరజ్ఞానము గల వారుకరవు; చైనాలో ప్రతిశతము గల వారుకూడతక్కువ-

జపానీయచక్రవర్తి హిరోహిటో గారు గొప్ప విద్యా సంపన్నులైనవారు- జపానీయచక్రవర్తులలో విదేశములలో సంచారము చేసినవారు వీరొకరే- వారికికొద్దిగాఇంగ్లీషుభాష, ఫ్రెంచిభాషవచ్చినను విదేశీయులతో సంభాషించునపుడు స్వభాషయగుజపానీయభాషనేవాడుదురు, "టోకియోనగరము ఎంతఆధునిక లక్షణయుతమైనను, ప్రాచ్యదేశములందలి ప్రధాననగరములలో కెల్లదుస్సంచారమైనదని ఎవరికిగాని వెంటనే తెలియగలదు" అనిగంథర్ గారు చెప్పినారు. "ఇది ఏలనగా, ఇటీవలవరకు దేశీయులంగాక పాశ్చాత్యవిదేశీ భాషలలో నుండు మార్గనిర్దేశఫలకములను తీసివేయించినారు తర్వాత పంచాయతులు మిక్కిలికందరగోళముపడగా, రైలుస్టేషనులవద్దమాత్రము కొన్ని ఫలకములను ఇంగ్లీషుభాషలోపెట్టనిచ్చినారు" జపానీయాధికారులు జపానీయబాలురు తండ్రియనుఅర్థములోనుపయోగించు "పాపా" అను పదము ఇంగ్లీషుపదమగుట జపానీయులు ఉపయోగించుటను కూడ సహించలేకపోవుచుందురు-

చైనీయభాష జపానీయభాషకంటె తక్కువ కష్టమైనదికాదు-అయినను చైనీయులుదానినివదలిపెట్టలేదు-

సామాన్యజనులు గూడదానిని సులువుగానేర్చుకొనగల్గునట్లుచేయుటకై చిన్న మార్పులతోనేర్చుటకువారలిపుడు యత్నించుచున్నారు-ఉచ్చారణ లరాష్ట్రమునకొక్కతీరుగ నున్నను, వ్రాతభాష చైనా యంతటను ఒక్కటే, "చైనా యంతటిని ఏకజాతిరాజ్యముగనుంచుటను ఈవ్రాతభాషఒకటిగానుండుట చాలగొప్పపనిచేసినది."

మహానాయకుడగు చియాంగ్ కై షేక్ గారికి స్వభాషాభిమానము అధికముగానున్నది- ఆమహానాయకుడును, వారిసతియు, విదేశమునుండివచ్చినవారితో గాని మాట్లాడునప్పుడు, ఆమహానాయకునికి తెలిసినవిదేశభాష జపానీయభాష ఒకటియేగాన, ఆ కొంతవిదేశీయుడు చెప్పెడిమాటలను అర్థముచెప్పను- అచైనాను ఆధునికలక్షణయుతముగ చేసినవారలలో నొకడగు ఈమహానాయకుని గురించి గంథర్ గారు "బహాశా మహాకుడ్యగ్రేట్ వాల్ నిర్మాణముజరిగిన క్రీస్తుజననపూర్వ్యత్రుతీయ శతాబ్దముతర్వాత చైనీయవ్యక్తులలోకెల్ల మిక్కిలిగొప్పవాడు"అని వర్ణనచేసినారు-తనమాతృభాషకానిభాషలో మాట్లాడవలెనని పోటీచేయని ఆమహానాయకునికి సిగ్గు లేదు- చైనాలో ఇంగ్లీషుభాషలోనుండుమార్గదర్శకఫలకములను తీసివేయించుటకు ఈమహానాయకుడే కారణమని గంథర్ గారుచెప్పుచున్నారు-స్వభాషపైపట్టుదల ఈమహానాయకునికున్నట్లేవారి సహకారులలో ప్రసిద్ధతములగు కొందరికిగూడనున్నది- చియాంగ్ కై షేక్ గారి తర్వాతమహానాయకునిగ నిర్ణయించుటచే ఖ్యాతిపొందిన జనరల్ చాంగ్ చెంగు గారుఅట్టివారే.

ఇక, ఆసియాఖండములోపశ్చిమభాగముసంగతి [illegible]

పునరుజ్జీవనముకూడజరుగుచుండుట అన్ని జాతీయోద్యమములకు సమానధర్మముగా నుంటున్నది-ఆసియాపశ్చిమభాగమందు అరబ్బీభాష ఎక్కువ. అదిఖురానుభాష-అదిఇస్లాంమతములోనిఅన్ని తెగలకును ఐకమత్యమును కలిగించినది. అదిఅరేబియా, సిరియా ఈజిప్టుమున్నగు దేశములలోనిజనులమాతృభాష"ఆధునికపద్ధతిలో జాతీయభావప్రేరణను మేల్కొలుపుటకు సిరియా మొదటి దేశము- యూరోపీయ జాతీయతకువలెనే అరబ్బుసిరియా జాతీయతకుకూడ సాహిత్యపునరుదయముమూలము-ప్రాచీనభాషను, ఆభాషలో వ్రాసినకావ్యములను దర్శనములను చదివి ఆప్రాచీనసంప్రదాయముపై రివిషయముల కు క్రొత్తప్రాణమును క్రొత్తరుచినికల్గించిరి-అనేకసంవత్సరములుగ ప్రజలలో వ్యాప్తిలో నుండినట్టివిగాని లేకమతవిషయములచర్చలలో ఉపయోగపడుచుండినట్టివిగాని భాషకుక్రొత్త పదములసృష్టిచే మరొకసారి ఆధునికసాహిత్య భాషయొక్క గౌరవమునుకూర్చిరి-విదేశీయుల ప్రాచీనగ్రంథములనుఅనువదించుకొనిరి-దివ్యవిజ్ఞానమును జర్మనిదేశస్థులు చేసి గొప్పవిజ్ఞానసర్వస్వగ్రంథములను, నిఘంటువులనురచించిరి" అరువది సంవత్సరములలో ఈ పునరుజ్జీవనము మహావేగముగా సాగినది- ఈ ఉద్యమమునుండి తెలియువిషయములన్నిటిలోను మిక్కిలిగమనించదగినవిషయము యేమనగా, విద్యావంతులగుఅరబ్బులును, క్రైస్తవులును తమతమ మాతృభాషను ఆధునికభావములను, సైన్సును తెల్పుటకు తగినదానినిగ చేయుటకై ప్రయత్నించుటయు, విదేశభాషలలో విద్య నేర్పుటకుబదులు స్వభాషలోనే విద్య నేర్పుటకై పట్టుపట్టుటయునై యున్నది.

వర్తమాన శతాబ్దియందు మొదటిపదేండ్లలో తుర్కీప్రభుత్వము ఆసియా రాష్ట్రములు తుర్కీఆచారములను అవలంబింపజేయుటకును, బళ్ళలో అరబ్బీభాషను అణచివేయుటకును యత్నించగా, అరబ్బీజాతీయభావము తిరుగబడెను- అంతట ఆ అంతరంగసిరియాకంటె తక్కువ అభివృద్ధిలోనున్న మెసపొటేమియావరకుకూడ వ్యాపించెను- సిరియాలోని అరబ్బులు తుర్కీప్రభుత్వమునుండి ఈ క్రిందివాటినకోరిరి-"మా రాష్ట్రపాలనము న్యాయస్థానములలో అరబ్బీభాషనే ప్రధానభాషగా భావించవలెను- సివిల్ సర్వీసువారు అరబ్బీ భాషను నేర్చుకొనవలెను-పరిపాలనను సంస్కరించుటకునియుక్తులైన యూరోపీయ ప్రవీణులు రెండేండ్లకొరబడిక్రైపై సంతకముచేసి అరబ్బీభాషను గాని తుర్కీభాషను గాని తెలిసికొనియుండవలెను."

ఈజిప్టులో ప్రజలభాషఅరబ్బీ-అక్కడ ప్రజలు అరబ్బీబోధనచాలినంత ఏర్పాటుచేయించుటకును, బళ్ళలో ప్రజలభాషయందేవిద్య నేర్పించు ఏర్పాటుచేయించుటకును అనేకసంవత్సరములకాలము పోరాడవలసినవారైరి- అయినను జాతీయనాయకులు అరబ్బీలోపత్రికలతో జనులలో రాజకీయప్రబోధమును కలిగించి, ఈలోగా వారలపై గొప్పపలుకుబడి సంపాదించిరి-

జాన్ గంథర్ గారు ఇరాకులో ఈరానులో రెజాషాపహ్లవి గారి పరిపాలనాకాలమునుగురించి ఇట్లువ్రాసినారు: "వీధులలో మార్గనిర్దేశఫలకములయందు ఫార్సీఅక్షరములనే వాడవలెను- దుకాణములలో విదేశీ స్త్రీలపేరులుగలబిళ్ళలు ఫార్సీఅక్షరములలోనుండినవేకప్పు, లేనిచో తలుపులనుండితీసివేయబడును. హోటలులో బిల్లులు స్తంభములపైగూడ ఇంగ్లీషుఅంకెలకంటెభిన్నమైన అరబ్బీఅంకెలలోనే వేయబడినవి" ఈవిధముగాపోషింపబడి, ప్రోత్సహించబడిన జాతీయభాష ఈరాను ఇటీవలపొందిన అభివృద్ధికి ఆటంకముకాకపోవుటయేగాకుండ సంస్కరణ సందేశములను విజ్ఞానసందేశములను ప్రజల సొంతభాషలో తెలుపబడుటవలన వారలకు సులువుగా అర్థముగుచుండెను-

ఇస్లాం భ్రాతృవర్గమందు అనేకజాతులరాజ్యములుచేరియుండెను-వీటిలో అనేకదేశములయందు జాతీయోద్యమములు పలుమారు అందరికిని సమానమైనమతభాషనుండి విడిపోవు ప్రయత్నముతో ప్రారంభమైయుండెను- ఉదాహరణార్థము మొరాకోలో "౧౨శతాబ్దము నాటికే, బెర్బరీజాతీయమూలపురుషుడగు ఇబిన్ టుమార్టు గారు ఖురానును బెర్బరీభాషలోనికిఅనువదించి ప్రార్థనకై పిలుచుటకు అరబ్బీభాషనుగాక బెర్బరీభాషనేవాడునట్లుచేసెను,"౧౯౨౦సం, ప్రాంతపు తుర్కీక్రిమియాయుద్ధానంతరము విజృంభించిన ఉదారభావముచేప్రేరితమై ఈ ఉద్యమములో నాయకత్వము వహించినట్లు కనిపించుచున్నది, [illegible]

క్రొత్తఉదారభావముపరిమళించుచున్నది-౧౯౨౦ వరకు సాహిత్యమందువాడుచుండిన తుర్కీభాష ఫార్సీ,అరబ్బీభాషల సమ్మేళనముచే ఏర్పడిన కృత్రిమభాషగా ఉండెను, అది ప్రజలకు దుర్గమముగానుండెను. జాతీయభావముకృద్ధి కాగానే కృత్రిమత్వములేనిసహజౌదార్యముగల క్రొత్తప్రజాభాష"కూడవృద్ధిచెందెను- ఈ క్రొత్తభాషను కీయామ్సియ ఘజ్జిగారు మూలపురుషుడు-వారుచే సినవర్జుమాలలోను,వార్తాపత్రికలలోను ఆభాషనే మొదటఉపయోగించిరి. తుర్కీతన అంతర్యము నుండిమేల్కొనెను. క్రిమియాలోని వాల్గా ప్రాంతములోని [illegible] ఇట్టి ఉద్యమమేప్రారంభించబడెను-వారు తురుష్కవాఙ్మయభాషలో అరబ్బీనితొలగించి రష్యాలిపి ప్రవేశపెట్టుటకును,అరబ్బీఫార్సీపదములను తొలగించి తుర్కీజన్యపదములనుప్రవేశపెట్టుటకును కోరిరి-

రష్యారాజ్యములో రష్యాజాతికిచెందని అనేయాజాతీయులకు కొందరిప్రజలకు సంబంధించినరాష్ట్రములుకొన్నియున్నవి. ఈరాష్ట్రములలోని ప్రజలు తమజాతీయజీవనమును గడపుకొనుచు తమభాషను,సంప్రదాయములను పోషించుకొనుటకు రష్యాప్రభుత్వము వారు అడ్డుపడకుండుట మెచ్చుకొనదగినది. స్వపరిపాలనమునుపరిరిచిన్న ప్రజాస్వామికములలోగాని ప్రదేశములలోగాని ఆ ప్రదేశపుభాషయే ప్రభుత్వభాషగానుండెను-కావునదానిలో కేపాఠశాలలు జరుగసాగెను"- ఉజ్బేకిస్థాన్ రాష్ట్రములో ముసల్మానులెక్కువ- అక్కడివారలకుఅక్కడభాషలోనే విద్య నేర్పుదురు- ఈప్రాంతీయభాషలు విశేషముగావాడుకలోకివచ్చుచు-రష్యాభాషను అధికారస్థానమునుండితొలగింపయత్నించుచున్నవి. అఫ్ఘనిస్థానములోను ఇంగ్లీషులోగాని మరియేపాశ్చాత్యభాషలోగాని విద్య నేర్పుపద్ధతి నవలంబించకుండానే గొప్పగొప్పపనులను సాధించినారు. ౧౯౨౧లో అండమనగరమునుండి మొదలుపైవ్యుత్పత్తిఅఫ్ఘనిస్థానములో విద్యయందుకలిగిన అభివృద్ధి ఆశ్చర్యకరమని చెప్పదగినదేగాని మరొకవిధముగ వర్ణించలేమని అభిప్రాయమిచ్చినది-

పాలెస్టయినులో యూదులు తొలుతపరము హీబ్రూభాషలో రకరకాలలోనేగాక పండితసమాజాలలోను అంగడుల వీధులలోనుకూడ ఇదివరలో అరబ్బీభాషనువాడుచుండినవారెల్ల ఇపుడు హీబ్రూభాషవాడుకలోనున్నది-

అంతటను కలిగిన ఈఉద్యమమునుండి యూరప్ కూడ తప్పించుకొనలేకపోయినది. ఐర్లాండులో కంటెమెండుగా అక్కడిజాతీయ విప్లవములేదుగదు-జాతీయవిప్లవము ఒకసామాన్యలక్షణముండెను-ఆదేశములలోనుండి ఒకదానిని ఉదహరించెదను-అన్నితిరుగుబాటులలోనుకూడ తమజాతీయభాషనే వాడుకొనుటకుగల అన్నివిధములైనహక్కులనుపొందుటకై జరుపజాతిచేసిన పోరాటము స్వాతంత్ర్యమునకై మానవుడుచేసిన పోరాటముయొక్కచరిత్రలో ప్రసిద్ధమైనకథ. స్వభాషయందుఅంగ్లేయులకుగల అభిమానముదానివృద్ధిచేయుటకై వారలలోఅనేకతరములుగా ప్రత్యేకశ్రద్ధచేసినవ్యక్తియమునకు సుగుణాలను నేర్పుచుండెను-లార్డ్ గ్రేంఅనుజర్మను విఘంటుకారుడు[illegible]వ్రాసిన పీఠికలోనిట్లు ప్రబోధించెను. "ఆర్యుడుసోదరదేశీయులారా, మీరుఏదేశపాలనలోనున్నను, మీరుతలిదర్వ్యవహారముగా దైవను, ప్రాచీనపరంపరాప్రాప్తమైన మీభాషామందిరమున ప్రవేశించుడు దానిద్వారములు తెరచియుంచబడినవి- దానిని నేర్చుకొనుడు, పవిత్రముగాభావించుడు. దానినివదలకుడు[illegible] మీజాతీయముసుదానిపైనేఆధారపడియున్నది."

విదేశీయభాషలో విద్య నేర్పుపద్ధతిని అవలంబించకపోవుటవల్లనే పైనచెప్పినదేశములలో విద్యాభివృద్ధి కాకపోలేదు. ఎవరుగాని అకారణముగా తమభాషలను తొలగించక పోయినదిలేదు-ఈవిషయములో గాంధిమహాత్ముడు చెప్పుచున్నదంతయు అక్షరసత్యమనియు పూర్తిగా అనుగుణమైనదనియు పూర్తిగా కాలానుగుణమైనదనియు పైనచెప్పినవిషయములనుబట్టి తెలియుచున్నది. నిజమునను ఈవిషయములో జాతీయప్రబోధము మనదేశమందుప్రజాస్వామ్యమందు ప్రవేశించుట కాంగ్రెసుకార్యములకు తప్పకొనుటకు జాతీయభాషలతో రాష్ట్రీయభాషలతో అవలంబించి రాష్ట్రములలో రాష్ట్రీయభాషలను ప్రచారము చేసినపుడేజరిగినది.

కల్నల్ జాన్సను

క్రొత్తఢిల్లీ, మే ౧౯-

ఇండియాలో రూజ్వెల్టుగారిసొంత రాయబారిఅయిన కల్నల్ లూయీజాన్సనుగారు అమెరికాకు వెళ్ళిపోవునపుడు ఈక్రిందిసందేశమునిచ్చినారు-

"నేను అధ్యక్షునితో సంప్రదించుటకుగాను త్వరలో అమెరికాకు వెళ్ళుచున్నాను- త్వరలో మరల ఇండియాకువచ్చి కర్తవ్యమైన పనిలోనిమగ్నుడనవుదునని ఆశించుచున్నాను. [illegible] కార్యమును మరల ప్రారంభించగలననుకొనుచున్నాను."

పరార్కలలో ఈరానీల దౌర్జన్యము

(ఒక విలేఖరి) పర్కాల్, [illegible] కరీంనగరం జిల్లాలో చేరిన పర్కాల్ గ్రామమునకు ఈరానీలు వచ్చి నూరారు రూపాయిల ధనములు కొనిపోవుచు, వారు పూర్వము మున్సిపల్ కచ్చేరి యున్న బిల్డింగులో (ఇప్పుడు తాలీమాతు ఆధీనములో యుండ బడుచున్నది) బసచేసి యున్నారు. వారి [illegible] ఆయుధములు కూడ యున్నవి. [illegible] తలవారీలు పందిళ్ళ ఆయుధములు [illegible] చందాలు వసూలు చేసుకొనుటకు కాబోలు ఈ ఆయుధ సామగ్రి.

[illegible] ఇక్కడి పోలీసు పటేలుగారు [illegible] ఈరానీలను వెంటతీసుకొని [illegible] రైతులనుండి తీసుకొనక ఒకపూటతినుట ఒకపూట పస్తుపడుండుకొనుచు రోందోయొక విధముగా [illegible] రైతులతో కూడ ఈ రానీలు [illegible] వసూలు చేసిరి. తీసకొనుచేత చందాలివ్వజాలని రైతులను పరిపరివిధముల హింసించుచున్నారు. [illegible] అని బెదరించుచున్నారు. ఈరానీల దండయాత్రవలన్ను వసూలలో ఇంతలోనుంచి తీవ్ర సాధ . పీడింపబడిరి. మహమ్మదీయ సాహుకారులయు మహమ్మదీయ రైతులయు జోలికిపోక పటేలుగారు [illegible]

యుద్ధమువలన కలిగిన దుర్భర స్థితిగతులవలన మనదేశములో కాటకము ఏర్పడియుండగా [illegible] ఏ తెంచినవిదేశయులగు ఈరానీలకోలను [illegible] రైతులనుండి చందాలు వసూలుచేయుట బహువిచిత్రముగాదోచుచున్నది. ఈ విషయములో సర్కారువారు శీఘ్రముగా జోక్యము తీసుకొని ప్రజలను రక్షించగలరు.

గాంధిమహాత్మునికి ఉత్తచెక్కు

సర్దారు పటేలుగారు నిబంధనలను పూరించుట

గాంధిమహాత్ముడు ఆంధ్రరాష్ట్రనిధికై జమఅగుచున్న నిధికై విరాళములను పట్టికలో చేర్చుకొనవలెనని మేనెల [illegible] వారితో మాట్లాడినారు. [illegible] రూ ౪౩౪౦౦౦ల వసూలు చేసినారు. మొత్తము రూ౫ లక్షలను వసూలు చేయుటకు [illegible] సంకల్పించియుండిరి.

వారు [illegible] ఆదివారము బొంబాయిచ్చేవను విరాళములను సోమవారము మధ్యాహ్నసంతరము గాని ప్రారంభించియుండలేదు. శుక్రవారము సాయంకాలానికే రూ౪౩౫౦౦౦ల వసూలయ్యెను. అన్ని తెగలవారలును విరాళములిచ్చినారు. వాటిలో గొప్ప మొత్తములు భూలాభాయిదేశాయిగారు రూ౧౦౦౦౦, మోతిలాల్ సి. సెతల్వాడ్ (అడ్వోకేట్ జనరల్) రూ౧౦౦౦౦ సర్ పురుషోత్తమదాస్ ఠాకూర్దాస్, సర్ చునిలాల్ మెహతా గారలు, ఇంకను చాలమంది బొంబాయిలోని ప్రసిద్ధవర్తకులను విరాళములిచ్చినారు. ఈ విరాళములు వచ్చినందుకు గాంధి మహాత్ముడు నాల సంతోషించినాడు.

ఈ వసూళ్ళసమయములో ఒకతమాషాజరిగినది. ఒకప్రసిద్ధదాతయగు ఫోటోగ్రాఫరు గాంధిమహాత్మునివద్దకుపోయి వారినుంచిఫోటోలు [illegible] కోరెను. ఆంధ్రరాష్ట్రనిధికై తనకు ఒకచెక్కు ఇచ్చినచో తానుమంచిఆసనములో [illegible] తీసికొనవచ్చుదనని మహాత్ముడనెను. అంతట ఫోటోగ్రాఫరు చెక్కులో ఎంతమొత్తమైనదియు వ్రాయకుండాచే చెక్కుపై సంతకముచేసి యిచ్చెను. గాంధిగారు తమకిష్టమైన మొత్తమునదానిలో వ్రాసికొనవచ్చుననెను. గాంధిమహాత్ముడు తనయిష్టముకాదు దాతయిష్టమనెను. [illegible] సర్దారు వల్లభాయిపటేలుగారు తానుమధ్యస్థుడు చేసిరి. అందుకుదాతపురుడు ఒప్పుకొనిరి. అప్పుడు పటేలుగారు నిబంధనలుపూరించిరి. అక్కడున్నవారలందరును నవ్విరి. గాంధిమహాత్ముడును [illegible]

ఒకదాత ఆంధ్రరాష్ట్రనిధికి రూ.౫౦౦౦లిచ్చినట్లు తెలియుచున్నది. ఇంతకంటెఎక్కువ ఇచ్చినవారెవరుగాని లేరు. కాని మహాత్ముడు తనపేరుప్రకటింపరాదని నిర్ణయించుకొంటే గాని ఆదాతపేరుప్రకటించబడదని. మహాత్మునికిచ్చిన చెక్కులు [illegible] మహాత్ముడు వాటిలో అంతకుమ్రాయు పనినిసర్దారు పటేలుగారికి వప్పగించినారు.

(హిందు)

మేనెలనవతేదినగుజరాతుమహారాష్ట్రము, బొంబాయినగరము ఈప్రదేశములనుండి [illegible] కాంగ్రెసుసేవకులవచ్చి గాంధిమహాత్మునితో నిర్మాణకార్యక్రమసంబంధమైనవిషయములను గురించియు, ఉపదేశమునుయు [illegible] యుగాంధిమహాత్మునిసందర్శించి తమ సంశయములను తెలిపి మహాత్ముని సమాధానములను పొందిరి.

౨౩వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

మహాసభ ఆహ్వానసంఘమువారిట్లు ప్రకటించినారు:—

లోగడ వాయిదాపడిన మహాసభ మే నెల ౨౩. ౨౪ తేదీలలో తెనాలి తాలూకా పెదపాలెములో జరుపుటకు నిశ్చయింపబడినది. ఈ సభకు [illegible] జరుపబడు శాఖా సమావేశములతో పాటు ఆంధ్రదేశగ్రంథాలయసంఘసర్వసభ్య. సాంకర్య సమావేశములు గ్రంథాలయప్రదర్శనము, గ్రంథాలయపట్టప్రదానమహోత్సవము, గ్రంథాలయ [illegible] సమావేశము మామూలుగ ఏర్పాటు చేయబడును. ఆం. దే. గ్రం. సంఘసర్వసభ్య సమావేశములో ౧౯౪౨-౪౩వ సం-నకు నూతనపాలక వర్గమెన్నుకొనబడును.

విపరీతస్థితులలో గాని సభ అట్టు చేయబడదు. పూర్తి కార్యక్రమము సభా ప్రారంభసమయమున అందజేయబడును.

ఆం. దే. గ్రం. సంఘసభ్యులందరును, ప్రతి తాలూకానగర గ్రంథాలయసంఘములందిరుగురు చొప్పునను, ప్రతిగ్రంథాలయ- పఠనాలయము నుండి ఒక్కొక్కరు చొప్పునను, ఒక్కొక్క [illegible] విద్యాప్రచారసంస్థనుండి ఒక్కొక్కరు చొప్పునను సభకు ప్రతినిధులుగా రావచ్చును. ప్రతినిధిరుసుము రాలు [illegible]

శాఖాసమావేశములలో చదువనిమిత్తము, మహాసభలో ప్రవేశపెట్టు నిమిత్తము వ్యాసములు, తీర్మానములు పంపువారు వానిని మే ౨౦వ తేదీనాటికి చేరులాగున మహాసభాహ్వానసంఘ కార్యదర్శి పెదపాలెము (వయా) దుగ్గిరాల చిరునామాకు పంపవలెను.

మహాసభ ౨౩వ తేది ఉదయము [illegible] గంటలకు ప్రారంభమగును. ప్రతినిధులు తెనాలి స్టేషనునుండివచ్చువారు ౨౨వ తేదీ సాయంత్రమునకుండి లోపల్ [illegible] రావలెను. బెజవాడనుండివచ్చువారు ౨౩వ తేదీ ఉదయము [illegible] రావచ్చును. యం. అండ్ యస్. యం. రైలులో చిలువూరు స్టేషను నుండి పెదపాలెం కొన్ని మైళ్ళదూరములోనున్నది. ప్రతినిధులు తమరాకవిషయము మెముందుగ తెలుపుచో ప్రయాణపుసౌకర్యము ఏర్పాటుచేయబడును.

౨౪వ తేదీ సాయంత్రము శ్రీ కేంద్ర శాసన సభ్య [illegible] జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ [illegible] గారి అధ్యక్షతన జరుపబడును.

గ్రంథాలయ ప్రదర్శనము

గ్రంథాలయప్రదర్శనమునకు నవీనగ్రంథములు ప్రస్తుతము మూలనందున్న పత్రికలు ముఖ్యముగ కొనవలెను. తెలుగుతోబాటు తక్కినభాషలలో గల [illegible] నూతనవిధానములు [illegible] స్వీకరించుటయు, వయోజనవిద్యాప్రచారమునకు సంబంధించిన గ్రంథములు, పటములు ఇతరపరికరములు సమకూర్చవలెను. [illegible] ప్రదర్శనాసంతరము పుస్తకములు [illegible] పంపుదుము. ఇందుకు సంబంధించిన లేఖలు [illegible]

౨౩వ ఆం. దే. గ్రం. మహాసభాహ్వానసంఘ కార్యదర్శి-పెదపాలెము (వయా) దుగ్గిరాల చిరునామాకు పంపవలెను.

ఎవరు పుస్తకములను పంపువారు యం అండ్ యస్. యం. [illegible] రైల్వే [illegible] ద్వారా పంపుడు రశీదును పైచిరునామాకు పోస్టుద్వారా పంపవలెను.

యుద్ధమునుగురించిన యధార్థ విషయములు

Talking Points

ఇండియా ప్రభుత్వమువారు ఇప్పటియుద్ధమునుగురించి ప్రచురించుచున్న యధార్థవిషయములనుండి ఈ క్రిందవాటిని ఎత్తియిచ్చినాము:—

బ్రిటనులో యుద్ధసంబంధమైన ఉద్యోగములకును యంత్రశాలలలో పనులకును దేశజనరక్షణకును మొత్తముకలోట్లమంది స్త్రీపురుషులు లభింతురని లెక్కలువేసి తెలిసినది. అందులో రెండుకోట్లమంది యుద్ధక్రియలు జరుపుస్థానాలలో నున్నారు. తక్కినవారు అవసరమైన సామగ్రిని సమకూర్చు పనులలో నున్నారు. యుద్ధము ప్రారంభమైనది మొదలుకొని ౧౦౭౫౦౦౦ మంది స్త్రీలు అదనముగా యుద్ధకార్యములలో చేరినారు.

జర్మనీయు, జర్మనీవశములోనుండు యూరపు భాగాలుకలిసి బ్రిటనుకంటె నాలుగింతల పనివారలను కలిగియున్నవి. అయినను రెండుచోట్ల ఉత్పత్తులు సమానముగానున్నవి.

గతకంలో ఫ్రాన్సు, బెల్జియము, నార్వే హాలెండు, డెన్మార్కులలో జర్మను ఆక్రమణ చిహ్నముగా జర్మను సేనలనుంచినందులకు ఆ దేశముల [illegible] కోట్ల పౌనుల ఖర్చు [illegible] తగిలినది.

జర్మనీవారు రుమేనియాలోను, బల్గేరియాలోను, గ్రీసులోను బ్యాంకులనాటాలను లూటీచేసి బ్యాంకులపై అధికారము పొందియున్నారు.

క్వయాక్విల్ నగరంలో దారుణభూకంపము

రెండునిమిషములసేపు అతిదారుణమైన భూకంపము సంభవించగా క్వయాక్విల్ అనే పట్టణమునకు భాగము విశేషముగా నాశమయ్యెను. అనేకవందలకొలదిజనులు మరణించారనియు, చాలామంది గాయపడ్డారనియు తెలుస్తున్నది. ధ్వంసమైన అనేక భవనాలలో అమెరికా కాన్సలేటుభవనము అనేక హోటల్సు, బ్యాంకులు యిత్యాదులుకలవు క్వయాక్విల్ పట్టణము మీలమునకు మీలాహోసే పట్టణముకూడా ఒకభాగంపూర్తిగా ధ్వంసమైనదని తెలుస్తున్నది. కాని వివరాలు తెలియలేదు. ఎస్మరల్డాస్ అనే పట్టణముకూడా కొంతభాగం నాశమైనది క్వయాక్విల్ పట్నానికి, యితరజిల్లాలకు టెలిఫోను తెంతిని బాధాలు తెగిపోయినవి. ఈ భూకంపము [illegible] వారం ౧౩-౧౫ గంటలకు [illegible]

బర్మాలోనో, దక్షిణ చైనాలోనో లేక సెంటులా మొనిగో సమీపమున పసిఫికులోనో భూకంపం సంభవించియుండవచ్చునని [illegible] తెలిపినట్లుగా అభిప్రాయం తెలిపిరి.

పునరారోగ్యము

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర అధిక జ్యేష్ఠ శు॥ ౬ గురువారము

పంచాయతీ పద్ధతి

పూర్వము అనగా ఇంగ్లీషువారును ముసల్మానులును హిందూస్థానము నకు రాకముందు ఈదేశములో పంచాయతీపద్ధతి వర్తించుచుండెను. ఇది హిందువులు కనిపెట్టిన ఉత్తమ విషయములలో ఒకటియైయున్నది. రాజ్యాలు నాశనముకానీ, రాజులు మారనీ, దేశమంతను విప్లవముంచివేయనీ, ఏమైనాసరే పంచాయతీమాత్రం కొట్టు లేకుండా చల్లగాసాగుచూ ఉండెను. ఈ పంచాయతి ఒకవిధముగా ధర్మాసనము. దేవాలయములోసభ. గ్రామపెద్దలలో అయిదుమంది (నేటిహైకోర్టు ఫుల్ బెంచి వలె) తగవుచెప్పేతీర్పరులు. దేవునిసముఖములో దేవాలయములో ప్రమాణపూర్వకముగా గ్రామస్థులయెదుట ఉభయవాదాలు సాక్ష్యాలుజరిగేవి. అందరును పాపభీతికలవారు. ప్రమాణముచేసి అబద్ధముచెప్పితే తమవంశము నెగడదని వారికీదృఢవిశ్వాసము. అధర్మంగా తీర్పు చెప్పితేనరకానికిపో తామనియు తమవంశ నాశనమగుననియు పంచాయతీపెద్దలు భయపడేవారు. వారికి జడ్జీలకువలె జీతాలులేవు. బిరుదులులేవు. గ్రామగౌరవమొక్కటే వారుకోరినది. ధనోద్భవ హింసోద్భవ (సివిల్ క్రిమినల్) వాదములు (కేసులు) అన్నియువారు విచారించుచుండిరి. వాదాలకుస్టాంపులేదు. సాక్షులకు భత్తాలేదు. వకీళ్లు లేరు. రసూములులేవు. అంతాఉచితమే. ముసల్మానులు వచ్చినతర్వాతకూడా ఈపంచాయితీలను రద్దుచేయక కొంతవరకు నిలబెట్టి, తమ ఖాజీలను తమ ఇస్లామీ శాసనాలనుకూడా ప్రవేశపెట్టిరి. ఇంగ్లీషువారువచ్చిన తర్వాత పంచాయతీలను ఒకవ్రేటుతో ఎత్తిపారవేసిరి. తాము రోమువారినుండి నేర్చుకొన్న న్యాయపద్ధతినే యీదేశమందుప్రవేశపెట్టిరి. దానివెంబడికోర్టులు బండ్లకొలది న్యాయగ్రంథాలు, వాటిలోని చిక్కులను విడదీసేవకీళ్ళు, అడుగడుగునకుస్టాంపుకర్చులు, మాట్లాడితేపరిణామాలు, ఇవన్నీ ప్రచారములోనికి వచ్చెను. ఈకోర్టుపద్ధతి మనదేశానికి సరిపోదు- దీనిని మనప్రజాసామాన్యము గుర్తించి ఆందోళనచేసేదెన్నడో ఏమో? మనహైదరాబాదు ప్రభుత్వమువారేదీని రహస్యమును కొంతవరకు గుర్తించినారు. అందుచేతనేవారు రైతురక్షణశాసనములోను ఋణపరిష్కార సంఘములలోను వకీళ్లనురానీయకుండా శాసించినారు.

మా దేశమందు వర్తించుచుండిన పూర్వకాలపు పంచాయతీ సభలను మరల ఉద్ధరించవలెనని బ్రిటిషిండియాలో ౩౦ ఏండ్లనుండిఆందోళనముజరిగెను. అనిబిసెంటుగారు హోంరూల్ ఉద్యమములేవదీసిన కాలములో ఈవిషయమును మంచిప్రచారముచేసిరి. తుదకు గొణుగుకుంటూ సణుగుకుంటూ బ్రిటిషుప్రభుత్వమువారు ఏదోఒక నకిలీపంచాయతీపద్ధతిని బ్రిటిషిండియాలో ప్రవేశపెట్టిరి.

మహారాష్ట్రములోకూడా జగద్విఖ్యాతిగాంచి మురారిపంథను ప్రోక్కన సూక్తసంరాజ్యాంగ సంస్కరణములతో పాటు పంచాయతీలను ఏర్పాటుచేయుటకై శాసించియున్నారు. సర్కారు [illegible] వర్ణలుఏర్పడెను. సలహాసంఘాలనుఏర్పాటుచేయుచున్నారు- ఇక పంచాయితీల వంతురానున్నది. కావున ముందుగానే పంచాయితీలతత్వాన్ని మనప్రజలు ఎరిగియుంటే బాగుంటుంది. మనము అనుభవింపనున్న పంచాయతీపద్ధతిలోని భాగోగులు తెలుసుకొనుటకు పూర్వము ప్రాచీనములో పంచాయతీస్వరూపమెట్లుండెనో తెలుసుకొనినమనకు ప్రసాదితమైన పంచాయతీస్వరూపముకూడా అవగాహనముకాగలదు.

పూర్వములో ప్రతిగ్రామములోను ఒకగ్రామసంఘముండెడిది. అదొకప్రజాస్వామికము (రిపబ్లిక్)గా ఉండెనని మార్క్ విల్క్స్ అనువాడు (Historical sketches of south India లో) వ్రాసెను. క్రీ.శ. ౧౮౩౦లో కామన్ సభవారు ఒకప్రత్యేకసమితిని ఏర్పాటుచేసి పంచాయితీలనుగురించి విచారింపజేసిరి. అప్పుడు సర్ చార్లుస్మెట్ కాఫ్ ఇట్లువ్రాసెను. "ప్రతిగ్రామం ఒకవిధముగా ఒ ప్రజాస్వామికము. దానిఅన్ని అవసరాలను అదిపూర్తిచేసుకొను చుండెను. పరరాజుల ఒత్తిడిలో అవేమిన్నీ చెడిపోలేదు. ఏదినాశనమైనా దీనికిమాత్రము నాశనము లేనట్లున్నది. రాజ్యాలురాజకుటుంబాలు నాశనమైనవి. విప్లవాలు జరిగినవి. కాని ఈప్రజాస్వామికాలనబడు గ్రామసంఘాలు అట్లే ఉండిపోయినవి"

దక్షిణదేశములో మొదటిపరాంతక రాజు క్రీ.శ. ౯౨౦లో రాజ్యముచేసెను అతను మధురాంతకంవద్దనున్న ఉత్తరమల్లూరుఅనుగ్రామములో ఒకశాసనము చెక్కించెను: దాన్నిబట్టి అప్పుడుగ్రామాలల్లో ప్రజాప్రాతినిధ్యముకల సంఘాలుండెనని తెలియును. పల్లవులరాజ్యకాలములో ఇట్టిశాసనాలు చాలాచెక్కింపబడెను చతుర్వేదిమంగళమను గ్రామశాసనములో ఇట్లున్నది"చోళదేశములోని చతుర్వేదిమంగళములోని గ్రామపెద్దలమగు మేము రాజశాసనము ననుసరించి ఏటేట గ్రామసమితిని, తోటలసమితిని చెరువులసమితిని ఎన్నుకొనుచున్నాము. గ్రామాన్ని ౩౦ వాడలుగావిభజించినాము. పన్నిచ్చేవారందరున్నూ వోట్లు ఇయ్యవచ్చును"

పై వాక్యములో గ్రామసమితిని గూర్చి తెలిపినారు. గ్రామసమితిలో ౧౨ మంది పన్నిద్దరాయగాండ్రుఅనుపేరుతో ఉంటుండిరి. వారిలో రెడ్డి, కరణము, పురోహితుడు, పూజారి, కమసాలి, కమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి, తలారి, సాలె, పెద్దమాదిగ ఉండుచుండిరి. వీరుకాక మరి ౧౨ మంది వివిధవృత్తులవారు ఉండుండిరి; ఈసభగ్రామములోకులకట్టుబాట్లనుసాధించి కులం తగవులనుపరిష్కరించి మతసాంఘికసమస్యలను పరిష్కరించు చుండెడిది. పై గాఇతర వివాదములన్నిటినితీర్పుచేయుచుండెను. అప్పులపరిష్కారం, పరస్పరం చేసుకొన్న ఒప్పుదలలు భూముల హద్దులతగవులు పాలిమేరతగవులు సమిష్టి కుటుంబాల విభాగములు కొట్లాటలు అల్లరి దివాలా కేసులు దత్తు వారసత్వము ఇట్టివన్నియు పంచాయతీసభవారే తీర్పుచుండిరి. కొన్నిసందర్భములలో ఖూనీ (హత్య) కేసులుకూడా పంచాయితీసభవారు విచారించి అపరాధికి మరణదండన విధించిరి. ఇంగ్లీషువారు కొత్తకొత్తలో రాజ్యముచేసేదానికి మొదలుపెట్టినప్పుడు పంచాయితీలతీర్పులు చాలాన్యాయంగా ఉన్నవని వాటికిచాలా ధనోద్భవ హింసోద్భవ వివాదముల పరిష్కారముచేయు అధికారమిచ్చిరి. అట్టిఅధికారాలనుపొందినపంచాయతులు ఏడేండ్లవరకు జెయిలుశిక్షలు యావజ్జీవకారాగార వాసశిక్షలు, అపరాధములు (జుర్మానాలు), కొరడాదెబ్బలు, ఉరిశిక్ష, ఇట్టివివిధించుచుండెను. ఇట్టితీర్పులనుచేసి శిక్షలను ప్రసాదించిన పంచాయతీదారుల పాండిత్యమెట్టిదనుకొన్నారు? వారులందరూ బ్యారిష్టర్లుకారు, ఇండియా ప్లీడర్లుకారు, తుదకు ౧౩౩౨ ఫసలీ మొగలాయి వకీళ్లవంటి వారైనాకారు. వారిలో చాలామందికి ఓనమాలుకాని అలిఫ్బేలుకాని ఏబీసీడీలుకాని రాకుండెను. వారు విద్యరానివారు. కానివారిన్యాయపరిష్కారములను ఇంగ్లీషువారే మెచ్చుకొన్నారు. వారికి అనుభవమెక్కువ, వారుధర్మపరులు. పాపభీరువులు, వారికి చిక్కులు తెలియవు. అందుచేత సూటిగా న్యాయము చెప్పుచుండిరి.

పంచాయతీ తీర్పులు చాలాతొందరగాను, చిక్కులులేకుండను చాలావరకు న్యాయముగాను జరుగుచుండెను. పూర్వకాలములో పంచాయతీలయెదుట ఎవరివాదమును వారేచెప్పుకొనుచుండిరి. మధ్యవర్తులుకాని వకీళ్ళుకాని లేకుండిరి. ముసల్మానులకాలములో వకీళ్ళప్రవేశము మొదలయ్యెను. అయినను అదిఖాజీలకోర్టులలోనేకాని పంచాయితీ సభలలో లేకుండెను. ఇంగ్లీషువారు వచ్చిన తరువాత క్రీ.శ. ౧౮౨౨ లో పంచాయతులవిషయమై సిద్ధమైననివేదికలో బ్రిగ్సు అనువారు వకీళ్ళనుగురించి యిట్లువ్రాసినారు. "వ్యాపారపద్ధతిపై పైకంతీసుకొని వాదించేవకీళ్లనుపంచాయితులలోనికి కాలుపెట్టనీయగూడదు. వారిమూలానష్టమెక్కువగును. వారుఅల్లరికి మూలకారకులు- రు ఖానూనుచిక్కులను చిక్కులువేసే గంటుపోకలు. వారిమూలానకోర్టు ఖర్చులు పెరిగిపోవును. ఈకారణంచేత దరిద్రబలములేని బీదలకు న్యాయము దొరకదు."

పూర్వము ఋగ్వేదకాలములోను, బౌద్ధులకాలములోను పంచాయితీలుండెను. ముసల్మాను సుల్తానులకాలములో నఉండెను- ఒకతడవ ఒకపంచాయతీ తీర్పుపై బిజాపూరుసుల్తానువద్ద మురాఫాచేయబడెను. సుల్తాను తానుపంచాయతీతీర్పులో జోక్యము కలిగించుకొనని నిరాకరంచెను. శివాజీకాలములోపంచాయతీలకు ప్రాముఖ్యతహెచ్చెను.పేష్వాలకాలములో దానికి ఇంకా స్థిరత్వమేర్పడెను. ఈవిధముగా అతిప్రాచీనకాలమునుండియు హిందూస్థానమందు దివ్యముగా పనిచేసిన పంచాయతులను మొదట మొదట ఎల్ఫిన్ స్టన్ వంటి ఉత్తమాంగ్లేయులు మెచ్చుకొన్నను ఇంగ్లీషువారు తమపద్ధతుల ఔత్కృష్ట్యమునుభారతీయులకు చూపనెంచిరేమో పంచాయతీలను కూలద్రోసి తమకోర్టుపద్ధతులను ఏరాలటుచేసిరి. ఇప్పటికోర్టు వ్యవహారముప్పవలన ఎంతనష్టమో అదంతయు వర్ణించుటకు మాకుగా ఉత్తరహిందూస్థానములోనున్న ఒకసామెతను ఉదహరించినచాలును.

"జో జీతా వోహారా
"జో హారా వోమరా
"గెలిచినవాడు ఓడినవానితోసాటి
"ఓడినవాడు చచ్చినవానితో సాటి"

కావున మన పూర్వకాలపు పంచాయతీలను కాలానుసరణము గా అవసరమగు న్యాయమైన మార్పులతో పునస్థాపనచేయుట అవసరమని తోచుచున్నది. ఇక మనకు ప్రసాదితముకానున్న పంచాయితీలను గురించి ముందు ఆలోచింతము.

విజ్ఞానవర్ధని.

● ఆర్కిమిడీస్

ఆర్కిమిడీస్ అనేవాడు ప్రాచీనగ్రీకు దేశపు గణితరసాయనాదిశాస్త్రపారంగతుడు. అతడు కొన్నికొత్తగణితసూత్రములను కనిపెట్టెను. అతనుసిసిలీలోఉండగా అద్వీపమును రోమునగరము వారుగెలిచి పట్టుకొనిరి. ఆర్కిమిడీసుకదంతా కొంచెమైనాలేదు. అతనుఒకచోకూర్చుని గణితశాస్త్రసిద్ధాంతములందలి దీర్ఘాలోచనలోమునిగియుండెను. ఒకరోమునిపాయి అతన్ని ఏదోఅడిగెను. అతడుతనధ్యానములోనేయుండి వినిపించుకోక పలుకలేదు. సిపాయికోపమువచ్చి కత్తితో తలతెగనరికివెళ్లిపోయెను, ...

● డయగనీస్

డయగనీస్ అనేవాడు మరొకగ్రీకుతత్వవేత్త, అతనుపట్టపగలు ఒకదీపమును వెలిగించి చేతపట్టుకొని వీధులందుతిరిగేవాడు ఈవింతచర్యకేమిలనయ్యాఅని యెవ్వరైనాఅతన్ని ప్రశ్నించితే ఋజువర్తనముకలమనిషిని వెతుకులాడుచున్నానుఅని ప్రత్యుత్తరమిచ్చుచుండెను. ... ...

● అపూర్వలాభము

మహమూదు ఘజనీహిందూస్థానముపై మూడవమారుదండయాత్రచేసినప్పుడు హిమాలయములోనున్న నగరకోటదేవాలయమును దోచుకొనెను-అందుఅతనికి ౭ లక్షల బంగారుదీనారములు (దీనారంగి రూ౧౨-౦౦) ఏడువూర్లమణుగుల బంగారు వెండిసగలు ౨౦౦మణుగుల వెండి, కెంపులు, రత్నాలు, పచ్చలు, మొదలైనరత్నాలు ౨౦మణుగులదొరికెను. ... ...

● గ్రీకు హిందువగుట

హిందూమతములోనికి అన్యమతములవారినితీసుకొనుట ఆర్యసమాజమువారితో మొదలుకాలేదు. అదిఆదినుండియుఉండెను- క్రీ-పూ-౧౫౦ ఏండ్లనాడు హెలియోడొరస్ అనుగ్రీకువాడు హిందువయ్యెను. భిల్సారైలుస్టేషన్ సమీపంలోఉన్న బెస్నగర్ అనుచోట ఒకగరుడస్తంభమును ఎత్తించి అందొకశాసనమువ్రాయించెను-అందుతాను విదిశాదేశమునకు గ్రీకురాయబారిగావచ్చినట్లును తానుభాగవతమతమును స్వీకరించి వాసుదేవునిగరుడస్తంభమును చెక్కించిఎత్తించినట్లును తాను"భాగవత హెలియోడోరసు"అయినట్లును వ్రాయించెను. ... ...

● మల్లినాథుని సరసము

సుప్రసిద్ధవ్యాఖ్యాతయగు మల్లినాథుడుసర్వజ్ఞసింగభూపాలునిఆస్థానానికివెళ్లెను. వెళ్లినప్పుడు చేతిలోకంకణ కరకట్టుకట్టినాడు. సాధారణముగుపాతపెల్లా మెడమీద వేసుకొన్నాడు. అవేషాన్ని చూచిఎకలోనవ్వగా అతడిట్లన్నాడు-

"కందారుణా పరకటీంక కేంకింనాస్ సా చీకిరాబాకిలేణ
సర్వజ్ఞభూపాలవిలోకనార్థ కైకెమన్వేషకం విదుహాంసహాయం"

మళ్లీ ఈరానీలు!

గతమాసం బరంగల్ లో ఈరానీల దుండగాలను గురించివిన్నాము- ఈతడవ వారు కరీంనగరములో ప్రత్యక్షమైనారు. వీరు ఒకేజట్టువారా లేక వేరువేరుగా జట్లుగా ఏర్పడిజిల్లాలను పంచుకొని దోపిడీలకు దిగినారా తెలియదు. మా విలేఖకుని వార్తయే నిజమైన మొట్టమొదలు వారికి సాయంచేసిన పటేలును పోలీసు వారుచాలాన్ చేయవలసియుండును. ఈరానీలనుఇంతవరకుఎందుకుఅరెస్టు చేయలేదు. ఒక సంవత్సరమునుండి వీరి ఘోరాలను వినివిని విసుగెత్తినది. మొదలే కరువుకాలము. పైగా ఋష్వాదుఅధికమాసం- ఈఅధికమాసంలో ఈరానీల దండయాత్ర. ఇన్నిమారులు స్థానికపత్రికలలో ఈరానీలనుగురించి వార్తలు విమర్శలు వచ్చినను ప్రభుత్వమువారేమైనా చర్యతీసుకొన్నారో లేదో తెలుపలేదు. ప్రభుత్వమువారీ విషయములో ఒక ప్రకటనచేయుట అవసరము. ఇంతవరకును ఈవిదేశీ ఈరానీల దౌర్జన్యాలను అరికట్టకుండా ఉండుట చాలావిచారకరము.

నవమాంధ్రమహాసభ చందాలవసూళ్లు

(ఒ-వి) నర్సంపేట, తిరుగం

రాబోవు ౧౩౫౧ ఫసలీలోజాన ధర్మవరములో జరుగబోవు నవమాంధ్రమహాసభచందాలకై శ్రీయుతవరదా రంగారావుగారు అహ్వానసంఘాధ్యక్షుడు వుదయరాజరాజేశ్వరరావుగారు శ్రీధర్ రావుగారు సత్యనారాయణగారు మొదలగువారు నర్సంపేటకువచ్చినారు నర్సంపేట గ్రామములో నర్సింహ్మరామయ్య చాకత్రిభద్రయ్య శేషగిరిరావుతో ఆంధ్రజనసంఘశాఖాసంఘాధ్యక్షుడగు పురుషోత్తంరావుగారు ౨౦ రాబట్టినాయకులకు సమర్పించినారు- కే-శేషగిరిరావుగారింటిలో ఉపాహారవిందారగించి నాయకులు తాలూకాసంఘాధ్యక్షులైన తీసుకొని గురిజాలలో ౧౨౫-చందా తిమ్మాపేటలో ౨౫చందా భాంజీపేటలో ౫చందా మరికలిమాంబాపురములలో ౬౦చందాలు ఇరికల్లుకమ్ముల కుంవలు మొదలగు పట్టికేయుంచుకొని సాయంత్రము హనుమకొండవెళ్ళినారు-

---

వీర యశ్వంతరావ్ జోషీగారిఅరెస్టు

(ఒ-వి-) హైదరాబాదు(దక్కను) తిరుగురు

౧౫మేసోమవారముసాయంత్రము ౮½ గంటలకు బ్యారిష్టర్ శంకరరావు (ఉపాధ్యక్షుడు హిందూప్రజామండలి) గారి గృహమునుండి వచ్చుచుండగా జోషీగారినిసర్దారొడ్డిక్ పోలీసుఇన్స్పెక్టరు అరెస్టుచేసి సిటిపోలీసుకమిషనరు ఆఫీసుకు కారులో తీసికొనివెళ్ళెను.

పైసమాచారము తెలియగానే హిందూప్రజామండలి మరియుహిందూ నాగరికస్వాతంత్ర్యసంఘముయొక్క కార్యదర్శులగు శ్రీ రామచంద్ర రావుగారును, శ్రీ వి జి కేస్కర్ హిందూప్రజామండలికార్యదర్శిగారును జోషీగారితో కలియుటకు కమీషనరుఆఫీసుకువెళ్లిరి-మాట్లాడుటకుఆజ్ఞ యియ్యబడలేదు-

శ్రీ రామమందిరములో గతసంవత్సరపు శివాజీజయంతిసందర్భమునయొసంగిన ఉపన్యాసమునకు జోషీగారిపై హైద్రాబాదు దక్షిణ నియమములోని ఫుక్రా ౩౯ క్రింద కేసుపెట్టబడుచుండెను- అదాలత్ ఫౌజ్దారీలో ౧౨మాసములు కఠినకారావాసమునువిధించగా హైకోర్టులో క్రిందికోర్టువారి తీర్పు వుంచుద్ధముగ అపీలు హైకోర్టువారు క్రిందికోర్టువారితీర్పునే బలపరచిరి-

జోషీగారిపై యింకను రెండువ్యాజ్యములు నడచుచున్నవి-౧౯మేనాడు ఫౌజ్దారీలోవారికేసు నడుపబడవలసియుండెను- కోర్టునకు మునకు శ్రీ వారచటకు తేబడెనగా, అచట దర్శించుకొనవచ్చినసుమారు వేలకొలది పలువురుహిందువులు అచటకుచేరియుండిరి-వారచటకు తేబడలేదు-వారి దర్శనభాగ్యము లభింపలేదనిఆగమము హిందువుల దరు కోర్టు సముదాయ తరము తమతమగృహములకు చేరిరి-

౧౭మే శంకరరావు బూర్గాంకర్ గారింటికి పోకమునుపే జోషీగారిగౌరవార్థము ఒకగొప్ప సభ సుందరభవనములోజరుపబడెను. ఈక్రిందిసంస్థలద్వారా జోషీగారికిపుష్పహారములర్పించబడెను,

(౧)హిందూప్రజామండలి కేంద్రనగరశాఖలు
(౨)హిందూ నాగరిక స్వాతంత్ర్యసంఘము
(౩)ఆర్యసమాజ సీతారాంబాగ్
(౪) శుద్ధిసభ నిజాంరాజ్యము
(౫) హిందూ స్వయంసేవకసంఘము

ఎ-రామచంద్రరావుగారున్ను జోషీగారిత్యాగము, నిస్స్వార్థసేవ పాండిత్యమునకై ప్రశంసించుచు ఉపన్యాసములొసంగిరి-సభ వీర్ యశ్వంతరావుజోషీకీజై యనెడు జయధ్వనులతో ముగిసెను-

---

నల్లగొండ గోగోష్ఠములు రూపాయకు ౨సేర్ల ప్రకారముఅమ్మునట్లు తాలూకాదారు ఆజ్ఞాపించినాడు.

బ్రిటనుయెడ గాంధిమహాత్ముని వైఖరిలో మార్పు

[illegible]:- ఈపరిస్థితులలో భారతదేశము ఈ ఉభయపక్షములలో దేనికి సైతిక సహాయము చేయవలసి యుండును?

సమా:- ఈవిషయములో నా ప్రత్యేకాభిప్రాయము అందరికిని తెలిసినదే. భారతీయు [illegible] ఈ ఉభయపక్షములలో దేనికిని సైతికసహాయముగాని, ఇతరసహాయముగాని చేయబడదు [illegible] రాజ్యాలపక్షమున నిలుచుండినను [illegible].

ప్రశ్న:- అయితే బ్రిటనుమాటయేమి?

సమా:- నేను ఇంతకుపూర్వము బ్రిటనుకు సైతిక [illegible] అని యనుచుండువాడను. కాని నేను [illegible] [illegible]

అమెరికావారలుచెప్పినమాటల ఫలితము

పత్రికా విలేఖకులసభలో మహాత్ముని సమాధానములు

సంపూర్ణస్వాతంత్ర్యము సిద్ధించినగాని భారతీయులకైకమత్యము కుదురదు.

ఈ మే ౧౭వ తేది శనివారమునాటి మధ్యాహ్నానంతరము బొంబాయిలో బిర్లాభవనమందు బయటనుండు విశాలమైన ఒకగదిలో గాంధిమహాత్ముడు పత్రికల విలేఖకులు అడిగినప్రశ్నలకు సమాధానములిచ్చిరి.

ఈసమావేశము ప్రారంభమగుటకు ముందుమహాత్మునికి కొందరు [illegible] వారలువచ్చి అసమావేశపు చిత్రములు [illegible] వేచియున్నట్లు సమాచారము తెలిసినది. గాంధిమహాత్ముని గురించి [illegible] పత్రికావిలేఖకులతో [illegible] గాంధిమహాత్మునితో సమావేశము [illegible] మహాత్ముడు గదిలోనికి ప్రవేశించి, [illegible] “[illegible]” అనిఅడిగెను.

[illegible]

ప్రశ్న:- అహింసాత్మకమగు సహాయనిరాకరణపద్ధతియొక్క అంతరార్థము [illegible] ప్రకటించినవి. దానినిగురించి [illegible] తెలుపగలరా?

సమా:- [illegible]

(బ్రిటిషువారు గుర్తించినప్పుడే ఈ సమస్య పరిష్కరింపబడగలదు.)

సహాయ నిరాకరణము

[illegible]

హైద్రాబాదుబజారుధరలు

[illegible]

వస్తువు	పల్లా ౧కి ధర
	రూ. అ. పై.
[illegible]	[illegible]

మారకం

[illegible]

బొంబాయి ధరలు

[illegible]

గమనిక:-

ధరలు [illegible] దానికి పత్రికావారు బాధ్యులుకారు.

సంస్థానాలలో నిరంకుశ పరిపాలన

బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పడిననేగాని తొలగదు

ఆచార్య నరేంద్రదేవుగారి ప్రకటన

లక్నో మే ౧౩.

అఖిలయిండియా సంస్థానప్రజాసంఘము యొక్క అధ్యక్షుడగు ఆచార్య నరేంద్రదేవుగారిట్లు ఒకప్రకటన చేసినారు–

"రేవామహారాజా గారిమీద చాలాగొప్పనిందలు మోపబడినవి. వీటినిగురించి విచారణజరుగుచున్నది– అందువల్ల రేవాసంస్థానప్రజలలో అధికమైనఆందోళనము కలిగినది– ఈఅభియోగముల నిజానిజములనుగురించి నేనిప్పుడేమియు చెప్పజాలను ఇదివ్యక్తికిసంబంధించిన విషయముగను కనబడినందున దీనినిగురించి అధికమైన శ్రద్ధచూపజాలదు– ఈవిచారణ నిష్పక్షికముగాను బహిరంగముగాను జరుగవలెను ప్రజావిశ్వాసమునకు పాత్రులైనవారే విచారణసంఘములో సభ్యులుగానుండవలెను — పరిపాలనలోని లోపాలనుబట్టిగాని సంస్థానాధిపతి అవలంబించుచున్న రాజకీయపద్ధతులనుబట్టి సాధారణముగా సంస్థానాధిపతులవిషయమున దయలేని తీర్మానములను చూపుచుందురు–

ఈసంస్థానాలపద్ధతి ప్రాచీనసాంప్రదాయము యొక్కశేషము. నవీనప్రపంచపరిస్థితులలో ఇది యెంతమాత్రము పనికిరాదు– రేవామహారాజును లోబడియాసంస్థానములో బాధ్యతాయుత పరిపాలనము యేర్పడుటను నిషేధించుచున్నారు కాంగ్రెసుసంఘమువారు చాలకృషి చేయుచున్నారు, ప్రస్తుతము యీసంస్థానములో యేర్పడినపరిస్థితులను లెక్కచేయకుండ యీకాంగ్రెసు సంఘమువారు తమప్రచారమును కొనసాగించుచుండవలెను

మహారాజా యీసంస్థానములో శాసనబద్ధుడైన పాలకుడుగా వుండవలెను– అన్ని సంస్థానములలోను బాధ్యతాయుత ప్రభుత్వములు యేర్పడినయెడలను చిక్కులన్ని తొలగిపోవును. ఇప్పుడు నిరంకుశమైన వ్యక్తిపరిపాలనము జరుగుచున్నది– ఇదితొలగిపోవలెను, శాసనబద్ధమైనపరిపాలనము నిరంతరాయముగా జరుగుచుండవలెను– సంస్థానాధిపతి ప్రజలకుబాధ్యుడు గానుండవలెను– సంస్థానాధిపతి అధికారములను కొన్నిటిని తగ్గించుట వ్యక్తులనుమార్చుట మొదలైనవాటివల్ల సిద్ధికలుగబోదు. సంస్థానాధిపతి వ్యక్తిపరిపాలనము తొలగించి ఇండియాప్రభుత్వము రాజకీయశాఖవారి పరిశీలనక్రింద నిరంకుశప్రభుత్వము నేర్పరించుచూ ప్రజలకుకష్టాలు మరింతఅధికమగును– దీనికిచాలానిదర్శనాలున్నవి దేశంలో జాతీయోద్యమము అధికమగుచున్నకొలది బ్రిటీషు ఇండియాలోను ప్రభుత్వముల నిరంకుశత్వము చాల అధికమగుచుండును."

భారతదేశసమస్యలో అమెరికాజోక్యము

అమెరికారాయబారి ప్రయత్నము

ఇండియాకుఅమెరికానుండి రూజ్వెల్టుగారిచే ప్రత్యేకప్రతినిధిగపంపబడిన కల్నల్ జాన్సనుగారు అమెరికాకువెళ్ళిపోయినారు– ఇందుకుకారణము ఆరోగ్యముసరిగా లేకుండుటయని చెప్పబడినది–కాని న్యూస్ క్రానికల్ పత్రికయొక్క ప్రత్యేకవిలేఖరుడు మేనెల తేదీనాడు ఢిల్లీనుండి పంపినవార్తలో జాన్సనుగారి ముఖ్యోద్దేశ్యము అమెరికాకుపోయి రూజ్వెల్టుగారికి భారతదేశంలో సంగతులను చక్కగా తెలిపి భారతీయులందరును ఏకమత్యముతో సంయుక్తరాష్ట్రములపక్షమున చేరి యుద్ధప్రయత్నములను ఉత్సాహముతో చేయునట్లుచేయుటకు తగినవిధముగ భారతదేశసమస్యనుపరిష్కరింపచేయుటకై అమెరికాజోక్యము కల్గించుకొనునట్లుచేయుటయైయున్నదని తెలుపుచున్నాడు– క్రిప్సుగారువచ్చి చేసిపోయిన ప్రయత్నము చాలినట్లు అమెరికాఅభిప్రాయమునకు సంతృప్తికలుగలేదట– ఈవిషయములోనే జాన్సనుగారు ఇటీవలజవహర్లాలుగారితో మాట్లాడియుండిరట–ఇప్పుడు భారతదేశసమస్య చిక్కును అతిస్వయముగానుండే విపరీతముగ నిరూజ్వెల్టుగారి మనస్సుకెక్కునట్లు చెప్పుటకై జాన్సనుగారు ప్రయత్నించురట

లీగుతో సమాధానానికై

ఆజాదుగారిసూచన

గాంధిమహాత్ముని అభిప్రాయము

కాంగ్రెసుకార్యసమితి అయిదుగురుప్రతినిధులను పంపించగలదు– ముస్లింలీగువారు అయిదుగురు ప్రతినిధులనుపంపినచో ఆప్రతినిధులందరును కలిసి ఒకసమాధానమునకు రాబయత్నించవచ్చునని కాంగ్రెసుఅధ్యక్షుడగు మౌలానా ఆజాదుగారు చేసినసూచనను గురించి "హరిజన్"లో గాంధిమహాత్ముడిట్లు అభిప్రాయమిచ్చినారు:–

"మౌలానా గారిసూచనను బహిరంగపరచుటవలన కీడేమాత్రముగాని సంకోచముగాని లేదు–నేనుఅపరాధినను బహిరంగపరచుచున్నాను ఇరుపక్షములవారలుకలిసి సమాధానము కొరకలిసినచో వారంతా ఎక్కువకంటే క్షమించువారుండబోరు ఇరుపక్షములలోని వివేకవంతులు ఇప్పుడేర్పడిన ప్రతిష్టంభకస్థితిని తొలగించుటకు దృఢసంకల్పముతో ఇంకకాలముగా సమాధానము కాకుండుటకు ఇరుపక్షములవారలలోను ఏదోయొకలోపముండి యుండవలెను."

తప్పుపని

మ–ఛ–శ–నిజాంగారు గరతీయను వేదక్కన్ లో ఫార్మ్‌లో ఇట్లువ్రాసినారు–

"మాకు తెలియవచ్చినదేమనగా [illegible] (అతడి పేరుమనమెవ్వరు అక్కర్లేదు అతడుఆమానుడరతనుయొక్క సంబంధిసోదరుడు) తనగర్వయోగ్యమైన తనఉస్మానియావిద్యాపీఠపుడిగ్రీని తనకుసర్కారుఉద్యోగమునులభించనందున కారణముచేత వాపసుచేసినాడు– ఉద్యోగ సంబంధముగ కచ్చేరీవారు తనకు న్యాయము ప్రసాదించలేదనినాడు

మాదృష్టిలో అతనియీచర్య ప్రశంసనీయమైనదిగానున్నది–అతడు క్షమాపణ చేయుకోవలెను– తనపనిదను మరలతీసుకోవలెను–ఈవస్తువే అతనికి ఒకనాడులాభముకలిగించును–అతడు ఈదక్కన్ భూమిలోపుట్టినవాడు–అతడు నిరుద్యోగములో నున్నాడు– సహాయము పొందుటకర్హుడు– కావున అతనికి శిక్షణలభించునట్లు చేయవలెను– ప్రభుత్వముచేనే తనచర్యలను సవరించుకొనగలడు"

హైకోర్టులో కేసులు చాలా పెరిగిపోయినందున అదనపు జడ్జీలనునియమించుచున్నారని తెలియవచ్చుచున్నది–ఒకహిందువు ఒక ముసల్మాను నియమింపబడుదురని తెలియుచున్నది–

3రమున్సిఫులను క్రొత్తగా నియమించనున్నారు–ఒకొక్కక్కరికీతము 300 నుండి 500రూ॥లవరకుండును– ఈస్థానాలు నియామకమైనతర్వాత అడిషనల్ మెజిస్ట్రేటులకు తీసివేయుదురు.

...   ...

నిజాంసాగరు చక్కెర పరిశ్రమాలయమున అబ్దురహిమాను అనేవాడు ౨౦౦౦రూ॥ లెక్కలను తలక్రిందుచేసి తక్కరించినాడని అతన్ని అరెస్టు చేసినారు.

పంజాబురైలు

పట్టాలనుండి తొలగుట


రైలుబండిలోనివారలను హురులుదోచుట

కరాచినుండి పంజాబుకు పోవు మెయిలుబండి మేనెల తేదీ అర్ధరాత్రికి శాహదాదం మరియు రోలాల్ అనుస్టేషనులమధ్య కరాచినుండి ౧౫౦ మైళ్ళదూరములో పట్టాలనుండితప్పినది. దీనికికారణము సింధురాష్ట్రహురులు ఆపట్టాలను పెడగొట్టియుండుటయైయుండునని తలంచుచున్నారు– యంజను, ఒకపెట్టెలు పట్టాలనుండితొలగి ముక్కలైనవి–అందుచే ౨౨మందిబండిలోనివారలు మరణించిరి–గాయపడినవారలకు రైల్వేవారలుచికిత్సలుచేయించినారు–ఆబండిలోనుండిన సింధుప్రభుత్వ వాయశాఖమంత్రి సిద్ధముపోయినట్లుగా హైదరాబాదుకు(సింధురాష్ట్రంలోనిది)చేరుకొనినారు. కాని హోంమంత్రి సర్ గులాంహుసేను హిదయతుల్లాగారుమాత్రము దెబ్బతినినట్లు అనుకొనుచున్నారు–౨౦మందివచ్చినట్లును ౨౨మందికి గా

యాత్రికులను రైల్వేఅధికారులు ప్రకటించినారు బండిపట్టాలనుండి పడగానే హురులు ఆపాసెంజరులను బండిలోనివారిని కాల్చిరట– పదుగురు మరణించిరి–ఇంకను పలువురుకు గాయములయ్యెను. మెయిలుదబ్బాను హురులు దోచుకొనిరి– తర్వాత సేనలును, పోలీసుదళములును ఆప్రదేశములోనికి పంపబడినవి–కరాచి, హైదరాబాదు, సుక్కూరుల నుంచిసహాయార్థము బండులుపంపబడినవి–

హైదరాబాదు యుద్ధసహాయనిధి

ఈనిధికి ౧౯౪౨ మార్చి ౩౧వ తేదీవరకు మొత్తముగా ఒకకోటి ఇచ్చెడివారు కొలకత్తావాలీ రూ ౭౦౭౩౨౬–౦–౩ అను కల్దారు రూపాయలు ౧౦౫౦౧౩–౩–౧౧ అను చేరినవి– నెలచందాలవల్ల మాలీరూ ౩౪౪౩౦–౪–౯ అను కల్దారు రూ ౧౮౫౦౯౭–౧౫–౦ అను చేరినవి. వీటితోపాటుగా కొన్ని మొత్తములుచేరినవి– ఇవన్నియు కలసి మాలీరూ ౭౯౫౦౩౩–౧౪–౦ అను కల్దారు రూ ౧౨౪౪౪౪ ౧–౨ అలను ఆయినవి– ఇందులో నుండి పైనిధిమున్నగువాటికై ౧౯౪౨ మార్చి ౩౧వ తేదీవరకుకు పినమాలీరూ ౭౪౯౫౩౫–౫–౪ కల్దారు రూ ౧౪–౯౯–౧–౨–౧.



శ్రీరామానుజాచార్యుల జీవిత విశేషములు

(శ్రీమాన్. దాశరధి వేంకటాచార్యులుగారు)

"రామస్యఅనుజః, అని విగ్రహము-రాముడన ముగ్గురురాములకు ప్రసిద్ధి-ఈవిధ్యేశన "రామ" శబ్దమునందు ముగ్గురురాము అనుగ్రహింపబడియున్నారు. "అను-పశ్చాత్, అనుసృత్యావాలా," అనిఅర్థము-అనగా, రాములగుణములనుసరించి గాని రామునకు వెనుక గాని పుట్టినవాడనుటచే రామానుజులని చెప్పబడియును. శ్రీరామానుజులు ... గుణసౌమ్యముచే ... సిద్ధించెను. ... పరశురాముడు-శ్రీరామానుజుడు ... గుణసౌమ్యము- శ్రీ రామునిగుణసౌమ్యము-

ఇదియిట్లుండ శ్రీరామునకు అనుజానవున్నాడు లక్ష్మణుడు రామునివెంటనుండి ... మున వాయునచే శ్రీరంగము, తిరుమల, కాంచీపురము ... గుణసౌమ్యము లక్ష్మణునితో గలదు- పరశురామునకు బలరాముడై, అతని కనుజాడనప్పుడు కృష్ణునకును-ఆ తరువాత, ... మగ్గురరాములగువారు ... రెండవ రాముని ... త్రిదండము ... తెలిపిరి-

ఇంతియకాక 'రామానుజుడు' అని అర్థము ... శ్రీరంగమునందు ... ప్రతిష్ఠించిరి. ... శ్రీ రామానుజుల ...

ఆయన రచించిన గ్రంథములు:

౧ శ్రీభాష్యం, ౨ వేదాంతసారం, 3 వేదాంతదీపం- ౪ వేదార్థసంగ్రహం-౫గీతాభాష్యం-౬గద్యత్రయం ౭నిత్యగ్రంథం,

మద్రాసుకు వైస్రాయిగారి రాక

మద్రాసు మే ౧౭.

వైస్రాయిగారు మద్రాసువచ్చి వెళ్ళినారు. మే ౧౬వ తేదిన మధ్యాహ్నము విమానంపై మద్రాసువచ్చిరి- మరల ౧౭వ తేదిఉదయము విమానముపై వెళ్ళిపోయారు. వారి సంచారమునుగురించి వరకు సంచారవార్త ప్రచురించకుండుట మేలని తలంచబడెను- అందుమూలమున కొన్ని మిలిటరీవిషయములకు సంబంధించినవి- తప్పపోవ్యవసాయికరకు తక్కువ సంచారవివరములు కొన్ని తెలుపబడినవి.

మద్రాసునగరమందును, రాష్ట్రమందును జరుగుచున్న మిలిటరీసివిల్ డిఫెన్సు కార్యములను తెలుసుకొనుటకును, శత్రువునెదుర్కొనుటకు అధికారులకు ప్రోత్సాహమిచ్చుటకును శత్రువును ప్రజలందరు కలిసి నిరోధించుటకు ప్రోత్సహించుటకును వారిసంచార మిద్దేశింపబడినది.

సంయుక్త పరగణాలలో గ్రామరక్షణ సంఘములు

గ్రామస్థులకు ఆయుధములిచ్చుటకు ప్రభుత్వపు ఏర్పాటు

అల్హా, మే ౧౯.

సంయుక్తపరగణాల ప్రభుత్వమువారు యీక్రిందివిధముగా ఒకప్రకటనజేసిరి:—

గ్రామములలో ... గ్రామవాసులు ఆత్మరక్షణచేసికొనగల్గుటకై గ్రామరక్షణసంఘములను ఏర్పాటుచేయవలెనని సంయుక్తపరగణాల గవర్నరు నిర్ణయించెను- అట్టివిలేనిచోట అట్టివానిని ఏర్పాటుచేయుటకు ప్రతిగ్రామసంఘమునకు ఒకరు నాయకత్వము వహించవలెను-

ఈగ్రామరక్షణ సంఘములవారికి కొందరికి తుపాకులుగూడ నొసంగబడును- మరికొందరికి ... ఆయుధముల చట్టముక్రింది నిషేధము సడలింపబడి, యీ లైసెన్సులు ఇవ్వబడును. తమగ్రామాలను రక్షించుకొనుటకు యీ గ్రామరక్షణసంఘములు అక్కరకురాగలవు- కనుక, గ్రామస్థులు యీఅవకాశమును సద్వినియోగ మొనర్చుకొనవలెను-

మహాత్మునితో అమెరికా ప్రతినిధి భాషణము

బొంబాయి మే ౧౬.

అమెరికా టెక్నికల్ మిషనుసంఘసభ్యుడగు డాక్టరు హెన్రీగ్రాడీగారు ఈవుదయము బిర్లాభవనములో మహాత్మునిదర్శించిరి-

పత్రికవిలేఖరులతో డాక్టరు హెన్రీగారు తాను మహాత్మునిదర్శన సొంతపనిపైపోయినవనియు ఏఇతర కారణాలుగానిలేవనియు తెలియజేసిరి-

గాంధిమహాత్మునికి భవభార్యవిశేషముగా కొనియాడుచుండునవనియు మహాత్మునిసందర్శించవలెననుకోరిక ... డాక్టరు హెన్రీగాడీగారు తెలియజేసిరి-

యుద్ధానంతరము ... అమెరికాలో ... డాక్టరు గ్రాడీగారనిరి-

ప్రస్తుతయుద్ధమునుగురించియు, హిందూదేశ నిర్మాణమునుగురించియు డాక్టరుగ్రాడీగారు మహాత్మునితో చర్చించిరి- ... మహాత్ముని అభిప్రాయాలు లోకవిదితమే,

"ప్రపంచమహాసీయములో ఒకడై గాంధి మహాత్మునిదర్శి చుటచాలా విశేషసంతృప్తిచే కూర్చినది" అని డాక్టర్ హెన్రీ గ్రాడీ మహాత్ముదర్శించిన మీదట తెలియజేసెను- బిర్లాభవనంలో డాక్టర్ గ్రాడీగారు గాంధిగారితో ఒకగంటసేపు సంభాషించెను-

రూజ్వెల్టుకు క్రిప్సు రాయబారముల నివేదనము

ఇండియాలో రాయబారాలు జరిపినప్పుడు సర్ స్టాఫర్డుక్రిప్సుగారికి ప్రత్యేక సహాయోద్యోగిగా పనిచేసిన (గ్రహింపై) గారు మొన్ననే రూజ్వెల్టు గారికి రాయబార వర్తమాన ఫలితముగా తెలియజేసినారు-

రాయబారాలలో కర్నల్ జాన్సన్ ... గారు నిర్వహించినపనినిగురించి ... రూజ్వెల్టు గారు మెచ్చుకొనిరి ... అధ్యక్షుడు ఆయా విషయాలను గురించిమాట్లాడెనని సమాధానము చెప్పినారు.

౧౫ మంది దబ్బావారలు నరికివేయుట

జర్మనులాక్రమించిన నెదర్లాండ్సులో ౧౫ మంది దబ్బావారలు నరికివేయబడినారు- ఆదబ్బావారలు జర్మనీయొక్క శత్రువులకు సహాయముగా ... చేయుచుండిరట- అందుకు మరణదండన ... ఆజ్ఞాపింపబడినది-

బ్రిటనుకు ఆస్ట్రేలియానుండి ఆహారము

ఆస్ట్రేలియానుండి బ్రిటనుకు ఆహారపదార్థములు పంపించువిషయమై ఆస్ట్రేలియావారు బ్రిటనుతో మాట్లాడుచున్నారు-

అమెరికాకు ౧౦౦ జలాంతర్గాములు

మరి ౧౦౦ జలాంతర్గాములను నిర్మించుటకై ౯ కోట్లడాలర్లుఖర్చుచేయుటకు అధికారమొసగు చిత్తుశాసనముపై రూజ్వెల్టుగారు మే ౧౩వ తేది సంతకము చేసినారు.

'సంయుక్త జాతుల' స్థావరములు

పోయినడిసెంబరు 7వ తేదిన జపానుయుద్ధం ప్రారంభించబడినప్పటినుండి పసిఫిక్ సముద్రములోను, అట్లాంటిక్ సముద్రములోను ... సముద్రంలోను, ... సంయుక్త జాతులవారికి ౧౫౦ ... నష్టమైనవని ... ప్రకటించినారు ఇందులో అమెరికావారివి అత్యధికసంఖ్య.

జర్మనురాజ్యాలలో ప్రజలప్రాతికూల్యము

ఫ్రాన్సులోను, పోలెండులోను ప్రజలు జర్మను అధికారముమీదద్వేషముతో జర్మనుల సరకులు ... ధ్వంసమొనర్చుచుండుట పూర్వముకన్న ఎక్కువగా కనిపించుచున్నది.

రష్యాలో విషవాయు ప్రయోగము

రష్యాలోక్రిమియాయందు జర్మనులు విషవాయువులనుపయోగించుచు బాంబులను వేయుచున్నట్లు రష్యనులు ఆక్షేపించినారు. ... విషవాయువులు బాంబులను ... ప్రత్యేకముగా ... విషవాయుబాంబులను ... ప్రయోగించలేదనియు చెప్పుచున్నారు-

చందాదారులకు మనవి

మాచందాదారులు బాకీలు ప్రాయమ్రుదు చందాలుపంపు తెలుపుటలేదు, దయచేసి బాకీ వెంట చెల్లించి తెలుపగలరు-

మేనేజరు, గోలకొండపత్రిక

చందా వివరాలు

సంవత్సరము చందా ౭ హాలీ రూపాయిలు
ఆరునెలలకు „ ౪-౦-౦ „
బ్రిటిషిండియాలో సం॥చందా ౭౹ శిల్లాగు

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular paper
That reaches The masses
In the Dominion

Best Medium
For
Advertisement

Volu 17 — No 5 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 21—5—1942

స్థానిక వార్తలు

క్రొత్తగా ఏర్పడిన హైదరాబాదు రాష్ట్రీయ వర్తక సంఘము వారి సంఘములో చేరుటకు అనుమతి లభించినది. దానిని అట్టి ట్రస్టుగా అంగీకరించుటకు ప్రభుత్వము వారు ఆజ్ఞాపించినారు.

...

హైదరాబాదు మహబూబుగంజిలో దరియాల్ హుసేన్ గారి దుకాణములో గోధుమ సంచులకు అగ్నిప్రమాదము సంభవించెను.

...

నల్లగొండ జిల్లా జడ్జి గారు బదిలీ అయినారు. నల్లగొండనుండి దరఖాస్తు చేసినారు.

...

హనుమకొండలో జనిదర్గా నిర్మించుట కొరకు ప్రభుత్వము వారు ఇచ్చినారు.

...

[illegible]

...

[illegible]

మోటారుబస్సు డింకీ కొట్టుట

(స్వ-వి)

హైదరాబాదునుండి గండిపేట వెళ్ళుచుండిన మోటారుబస్సు ... [illegible]

"సుల్తానుల్ షౌరా" సభ

[illegible]

దయానంద ఆశ్రమము

నిజామాబాదు

[illegible]

మహాత్ముని వర్ధంతి యాత్ర

[illegible]

బ్రిటనుమీద గాంధిమహాత్ముని నైతికబలం పూర్తిగా ...

[illegible]

యుద్ధవార్తలు

[illegible]

ఆఫ్రికా ప్రాంతము

[illegible]

బ్రిటను ప్రాంతము

[illegible]

అమెరికా ప్రాంతము

[illegible]

రాజాసాహెబ్, జటప్రోలు

[illegible]

షాహి ఆచార్

నిజాము రాష్ట్ర ఆంధ్రమహిళా మణులకు విజ్ఞప్తి

[illegible]

డి. సుగుణా దేవి,
అధ్యక్షురాలు

డాక్టరు వి. వి. రమణయ్య

Printed and Published by ... at the Golkonda Power Press Hyderabad Dn Editor S. Prathapa Reddy B. A. B. L.